దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
శుక్రవారం , 13 - 2 -2026

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తత తప్పనిసరి

## - కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించండి




**తొలి సమయం,ఇల్లందు;ఫిబ్రవరి, 12**

సైబర్ నేరాల పట్ల అప్రమత్తతంగా ఉండాలని ఇల్లందు డిఎస్పి యు వెంకన్న బాబు కోరారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో అల్లికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సప్ గ్రూపులలో వచ్చే ఏపీకే ఫైల్స్ ను ఎవరు ఓపెన్ చేయవద్దని, ఒకవేళ ఓపెన్ చేస్తే మన ఫోన్ ఫైబర్ గాడి చేతిలోకి వెళ్లడంతో పాటు అకౌంట్ నుంచి డబ్బులు పోయే అవకాశం ఉందన్నారు. ఈ మధ్య కాలంలో హాని ట్రాప్ పెరిగిపోతున్నాయని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మాట్లాడితే జాగ్రత్తగా ఉండాలని, అలాంటి వాటి వల్ల వీడియో లను రికార్డు చేసి బ్లాక్మెయిల్ చేస్తారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రక్రియ పూర్తయినందున, కౌంటింగ్ కు రాజకీయ పార్టీలు, ప్రతి ఒక్క అభ్యర్థి సహకరించాలని కోరారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద ఉన్న సీసీ కెమెరాల కోసం డిఎస్పి కార్యాలయంలో డిస్ప్లే చేయడం జరుగుతుందన్నారు. బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ కు సంతకాలతో కూడిన స్టిక్కర్ అతికించడం జరుగుతుందని గుర్తు చేశారు. స్ట్రాంగ్ రూమ్ తో పాటు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచల భద్రత ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కౌంటింగ్ కేంద్రం వద్ద 143 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉందని, కౌంటింగ్ పూర్తయ్యాక ఎవరు సభలు, సమావేశాలు, ర్యాలీలు, డిజె సౌండ్ సిస్టమ్, బాణసంచా కాల్చవద్దని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐ తాటిపాముల సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన మైనార్టీ నాయకులు



**తొలి సమయం శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 12**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని మైనార్టీ లకు సంబంధించిన మాసం శాఖాద్రి దర్గా దగ్గర ఉన్న స్మశాన వాటిక చోటు కాంపౌండ్, షెడ్, మరియు మజీద్ కమ్యూనిటీ హాల్, మరియు పాత స్మశాన వాటిక కాంపౌండ్ గురించి మరి కొన్ని విషయాలను.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిచర్ల శ్రీహరి రాజు.ఆధ్వర్యంలో వనపర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డిని.కలిసి తెలియజేయడం జరిగింది కావున దర్గా దగ్గర ఐమాక్స్ లైట్లు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది , ఈ సందర్భంగా మండల మైనారిటీ ప్రజలు మరియు మజీద్ కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్న మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ వహిద్దిన్, మరియు క్యాషియర్ హసీఫ్, వార్డ్ మెంబర్ నవీద్, మరియు అబ్దుల్ సమీర్, ఎండి. ఖదీర్, బషీర్,ఖాదర్,షఫీ,ఆఫ్రోస్,సలవాదిన్,అవేజ్,ఖయ్యూం,మస్తాన్ మరియు.బహుజన రమేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ కొత్తగూడెం జిల్లా స్థాయి సైక్లింగ్ క్రీడలు



**తొలి సమయం, కొత్తగూడెం; ఫిబ్రవరి,12**

కొత్తగూడెంలో జిల్లాస్థాయి సైక్లింగ్ క్రీడలు నిర్వహించడం జరిగింది ఈ క్రీడల్లో 30 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు ఈ కార్యక్రమంలో జిల్లా డివై ఎస్ ఓ పరందామరెడ్డి జిల్లా పిక్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పూజారి వెంకట్ మరియు కాచినపల్లి స్పోర్ట్స్ స్కూల్ పిడి శిరోమణి కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ పి ఈ టి దొడ్డ అంజి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తొడితల గూడెం ప్రీమియర్ లీగ్ బహుమతుల ప్రధానోత్సవం



## - కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**తొలి సమయం, కారేపల్లి; ఫిబ్రవరి,12**

కారేపల్లి మండలం తొడితల గూడెం గ్రామ పంచాయితి లో స్థానిక యవత, సర్పంచ్ బానోత్ ప్రియంకా కుమార్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన 4 మండలాల స్థాయి తొడితల గూడెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ బహుమతలు ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై , విజయం సాధించిన కారేపల్లి ,రన్నర్ గా నిలిచిన తొడితల గూడెం టీమ్స్‌కు బహుమతలు అందచేసిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బానోత్ ప్రియంకా కుమార్,మాజీ ఎంపిటిసి,కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన ఉమా శంకర్, ఇల్లందు నాయకులు రామ చంద్రు,స్థానిక గ్రామ పంచాయితి పాలకవర్గం,యవత తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తూ పెద్ద చెరువు కాలువలో పడి చనిపోయినాడు

**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 12**



తొర్రూరు మున్సిపల్ పరిధిలో గల పెద్ద చెరువులో మద్యం తాగి ప్రమాదవశాత్తు కాలువలో పడి చనిపోయిన వ్యక్తి దారుల ఫిర్యాదురాలు (మృతుడి భార్య): శ్రీరామ్ లావణ్య, రావిరాల గ్రామం నెల్లికుదురు మండలం . మృతుడు శ్రీరామ్ నరేష్ వయసు 40 సంవత్సరములు రావిరాల గ్రామం నెల్లికుదురు మండలం. మృతుడు గత రెండు సంవత్సరాల క్రితం తొర్రూర్ కి వచ్చి ఇక్కడే కూలి పని చేసుకుని కుటుంబంతో నివసిస్తున్నాడు. తరచుగా మద్యం త్రాగుటకు అలవాటు పడినాడు. ఈ క్రమంలోనే తేదీ 12.02.2026 ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లిన మృతుడు మద్యం తాగిన మైకంలో ప్రమాదవశాత్తూ తొర్రూరు పెద్ద చెరువు కాలువలో పడి చనిపోయినాడు. అని ఫిర్యాదు ఇవ్వగా దరఖాస్తు మేరకు కేసు నమోదు అయినది.

# మండల కేంద్రంలో తెలంగాణ కార్మిక సమాఖ్య మండల కమిటీ ఎన్నిక



**తొలి సమయం నర్సింహులపేట ఫిబ్రవరి 12 :**

నర్సింహులపేట మండల కేంద్రంలో ఈ రోజు తెలంగాణ కార్మిక సమాఖ్య మండల కమిటీ నిర్వహించారు..ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యదర్శి జెల్లా పరిశురాములు హాజరయ్యారు.జెల్లా పరిశురాములు అధ్యక్షత లో తెలంగాణ కార్మిక సమాఖ్య మండల కమిటీ అధ్యక్షుడుగా దూరు శ్రీపాల్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా దూరు భాస్కర్, ప్రధాన కార్యదర్శి గా దూరు పరిశురాములు ,సహాయ కార్యదర్శి గా కొమిరె వెంకన్న, కోశాధికారిగా కొమిరె ఉపేందర్, గౌరవ అధ్యక్షులు ,కొమిరె యకస్వామి ,కార్యవర్గ సభ్యులు, దూరు సాయికుమార్, దూరు యాకన్న, గోగు సురేష్, ని జిల్లా మరియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దైద సాగర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మారాపు వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షుడు మంకాళి వెంకట్రాలు ,మరియు దంతాలపల్లి మండల అధ్యక్షులు తూర్పాటి వెంకన్న ,విరస్వామి పాల్గొన్నారు.

# విజయవంతం అయిన కార్మికుల సార్వత్రిక సమ్మె



**తొలి సమయం, ఇల్లందు;ఫిబ్రవరి, 12**

ఇల్లందు మండలం కొమరారం గ్రామంలో కాంగ్రెస్, సి పి ఐ (ఎం ఎల్) మాస్ లైన్, సి పి ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక కార్మిక సమ్మె మరియు బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా కొమరారం గ్రామ కార్యదర్శి మోతిలాల్ ,కాంగ్రెస్ మండల నాయకుడు గైకొల్ల శ్రీను, మాస్ లైన్ మండల నాయకుడు అజ్మీర బిచ్చ,నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేసిన 4 లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, కార్మికుల హక్కులను కాలరాస్తున్న విధానాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26,00030,000 ఇవ్వాలి, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి, ప్రైవేట్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి, మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి అని కోరారు. అలాగే రైతు వ్యతిరేక చట్టాలు, నూతన విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లు 2025, స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు, ఇన్సూరెన్స్ రంగంలో 100% ఎఫ్‌డిఐలను రద్దు చేయాలని, ఆదివాసీ ప్రాంతాల్లో 5వ, 6వ షెడ్యూల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులపై దాడులు జరిగితే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ ఇల్లందు మండల నాయకులు మూడు మాలు , కాంగ్రెస్ నాయకులు కంపాటి కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# బైకు ప్రమాదం - యువకుడికి తీవ్ర గాయాలు





**కొత్తగూడ తొలి సమయం 12 ఫిబ్రవరి 2026**

గంగారం మండలంలోని మడగూడం క్రాస్ రోడ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మడగూడం గ్రామానికి చెందిన దుర్గారావు భూపాల్ అనే యువకుడు తన ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం గంగారం వైపు పోయి వస్తుండగా మడగూడ క్రాస్ రోడ్ సమీపంలోని స్మశాన వాటిక వద్దకు రాగానే, బైకు అదుపుతప్పి కింద పడిపోయింది. ఈ ప్రమాదంలో భూపాల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, చికిత్స నిమిత్తం నర్సంపేట ఆస్పత్రికి తరలించారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మహబూబాబాద్, ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దతాలపల్లి



**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 12**

కుష్టు వ్యాది పైన స్కూల్ పిల్లలు కు అవగాహన కార్యక్రమం ఈ రోజు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో దాట్ల లో స్పర్శ లెప్రసీ ఆవేరునెసు కార్యక్రమంలో బాగగా డివిజన్ డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి సందర్శించి స్కూల్ పిల్లకు కుష్టు వ్యాధి పైన అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా కుష్టు వ్యాది లక్షణాలు:కుష్టు వ్యాది ఇది ఒక సామాన్య మైన అంటూ వ్యాది, ఇది మైకో బాక్టీరియం లెప్రీ అనే సూక్ష్మ క్రిమీవల్ల వచ్చే వ్యాది, ప్రాథమిక దశలో చర్మం మీద రాగి, గోదుమ,ఎరుపు రంగు కలిగిన మచ్చలు, ఆ మచ్చల పైన స్పర్శ లేకపోవడం, చెమటలు పట్టక పోవడం, దూరద లేకపోవడం, ఈ లక్షణాలు ఉంటాయన్నారు.అశ్రద్ధ చేసినట్లు అయితే నరాల పైన ప్రభావం చూపించి నరాలను నాశనము చేయడంవలన చేతి వేళ్లు వకర్లు పోవడం, కాళ్లు, చేతులు, మొద్దు బారి పోవడం జరుగుతోంది అని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన బహుళ ఓషధ చికిత్స తీసు కోవడంవలన కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలన చేయవచ్చని తెలిపారు. ఈ లాంటి లక్షణాలు ఉంటే దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చూపించు కోవాలని సూచించారు.

# ఘనంగా చిక్కు నాగులమ్మ జాతర



## - కార్లాయి గ్రామంలో పండుగ వాతావరణం

**తొలి సమయం కొత్తగూడ 12 ఫిబ్రవరి 2026**

కొత్తగూడ మండలం కర్లాయి గ్రామంలో పిడబోయిన, ఈక, బండ, జోగ, మేడ ఐదు గోట్టు బండాని గోత్రాల వంశీయుల ఇలవేల్పు దేవత అయిన చిక్కు నాగులమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల సమక్షంలో జాతర నిర్వహణకు ముందుగా నిర్ణయం తీసుకుని వైభవంగా ఏర్పాట్లు చేపట్టారు. బుధవారం ఉదయం దేవాలయ శుభ్రత కార్యక్రమంతో జాతర వేడుకలు ప్రారంభమయ్యాయి. సాయంత్రం పాన్పు తీసుకురావడం జరిగింది. అనంతరం పండుగ శోభ మరింత పెరిగింది. గురువారం ఉదయం సూర్యోదయ సమయంలో వనం తీసుకురావడం జరిగింది. సాయంత్రం గ్రామంలో జోగుకు వెళ్లే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి భక్తులు మొక్కులు సమర్పించుకున్నారు. చిక్కు నాగులమ్మను కొంగు బంగారంగా భావించే పిడబోయిన, ఈక, బండ, జోగ, మేడ వంశీయులు శివ సత్తుల పునకాలతో, డోలు వాయిద్యాల మధ్య భక్తి శ్రద్ధలతో జాతరను వైభవంగా జరిపారు. సంప్రదాయ వేడుకలు, భక్తుల సందడి గ్రామాన్ని ఉత్సాహభరితంగా మార్చాయి. చిక్కు నాగులమ్మ జాతర సందర్భంగా కర్లాయి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, ప్రాంతమంతా కోలాహలంగా మారింది. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని జాతరను విజయవంతం చేశారు.

# భవనం పై నుంచి కూలీ మహిళ పడి మృతి





**తొలి సమయం కొత్తగూడ 12 ఫిబ్రవరి 2026**

కొత్తగూడ మండలం ముష్మి గ్రామానికి చెందిన వాంకుడోతు వినోద (భర్త: సోమ్లా) దంపతులు కొంతకాలంగా హైదరాబాద్‌లో వలస కూలీలుగా పనిచేస్తున్నారు. స్వగ్రామంలో సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడం, వ్యవసాయం ఉన్నప్పటికీ సాగునీరు మరియు వనరుల కొరతతో జీవనోపాధి కష్టసాధ్యంగా మారింది. దీంతో కుటుంబ పోషణ కోసం నగరానికి వలస వెళ్లి భవన నిర్మాణ పనుల్లో కూలీలుగా పనిచేస్తున్నారు.ఈ క్రమంలో నగరంలోని ఒక ఐదు అంతస్తుల భవనంపై వినోద నీటిపారుదల (క్యూరింగ్) పనులు చేస్తుండగా, నీటి పైపును గట్టిగా లాగడంతో అదుపుతప్పి ఐదో అంతస్తు పైనుంచి కింద పడిపోయింది. తీవ్ర గాయాలపాలైన ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.కళ్ల ముందే భార్య ప్రాణాలు కోల్పోవడంతో భర్త సోమ్లా, కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటనతో గ్రామంలో శోకసంద్రం నెలకొంది. వలస కూలీల భద్రతపై మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది.